ప్రద్మశాలీ సంఘం నూతన కమిటీ

కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

దండేపల్లి (జన్నారం), అక్టోబర్ 20 : పద్మశాలీ సంఘం జన్నారం పట్టణ కమిటీని మండలాధ్యక్షుడు చెటుపెల్లి గంగయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెటుపెల్లి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా కందలు రమేశ్, ప్రధాన కార్యదర్శిగా అయ్యోరు శ్రీనివాస్, కోశాధికారిగా దోమల భాస్కర్, ప్రచార కార్యదర్శిగా బొద్దుల అంజన్న ఎన్నికయ్యారు.

వాటర్ ఫిల్టర్ బహూకరణ

దండేపల్లి (జన్నారం), అక్టోబర్ 20 : జన్నారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు 1988-89 పదోతరగతి మిత్ర చారిటీ మిత్రులు రూ.30వేల విలువ గల వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయ్‌కుమార్, పూర్వ విద్యార్థులు కమలాకర్, లింగన్న వామన్‌కుమార్, దేవేందర్, లక్ష్మీనారాయణ, రహీమొద్దీన్, సత్యనారాయణ, రమేశ్, శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక

దండేపల్లి, అక్టోబర్ 20 : దండేపల్లి మండలం చింతపెల్లి గ్రామానికి చెందిన గొర్ల మధుకర్-నీరజ కూతురు రిష్మిత రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. జోనల్‌స్థాయి కరాటే పోటీల్లో అండర్-17 విభాగంలో ప్రతిభ చూపింది. మండమర్రి జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో రిష్మిత చదువుతున్నది. ప్రిన్సిపాల్ మంజుల, పీడీ విశాల, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

చెన్నూర్ ఏవోగా యామిని బాధ్యతలు

చెన్నూర్, అక్టోబర్ 20 : చెన్నూర్ మండల వ్యవసాయాధికారిగా కొలిపాక యామిని బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

చికిత్స పొందుతూ సింగరేణి కార్మికుడి మృతి

మందమర్రి, అక్టోబర్ 20 : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి కుర్మపల్లి ఫ్లైఓవర్ వంతెనపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సింగరేణి కార్మికుడు నాగుల సంతోష్(24) చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మందమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియా రాజీవ్ నగర్ కాలనీకి చెందిన సంతోష్, శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-7 గనిలో బదిలీ వర్కర్‌గా పని చేస్తున్నాడు. గురువారం మొదటి షిఫ్టులో విధులకు హాజరయ్యేందుకు బైక్‌పై వెళ్తున్నాడు. కుర్మపల్లి ఫ్లైఓవర్‌పై ముందు వెళ్తున్న మరో బైక్‌ను ఢీకొట్టి కిందపడ్డాడు. తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఏరియా దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సంతోష్ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కారు ఢీ కొని ఒకరి మృతి

మందమర్రి,అక్టోబర్ 20 : రామకృష్ణాపూర్ ఏరియా దవాఖాన సమీపంలోని ఓసీ పక్కన గల రహదారిపై ఆదివారం జరిగిన ప్రమాదంలో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన కే రాజలింగు (52) మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. కట్టెలు కొట్టుకుంటూ జీవనం సాగించే రాజలింగు, సాయంత్రం కట్టెలు కొట్టి, సైకిల్‌పై శ్రీరాంపూర్ వెళ్తున్నాడు. ఈ క్రమంలో వెనుక నుంచి కారు ఢీ కొట్టింది. దీంతో గాయాలవగా, మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పరిశీలిస్తూ.. నేర్చుకుంటూ

- క్షేత్రస్థాయి పర్యటనలో దూలపల్లి ట్రైనీ ఎఫ్‌బీవోల బృందం
- పెంచికల్‌పేట్, బెజ్జూర్ రేంజ్‌లలో పర్యటన

పెంచికల్‌పేట : నందిగాం పాలరాపు గుట్టను సందర్శిస్తున్న ట్రైనీ ఎఫ్‌బీవోల బృందం

పెంచికల్‌పేట్, అక్టోబర్ 20 : వన్యప్రాణుల మనుగడ, జీవనశైలి, సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్ దూలపల్లి ఫారెస్ట్ అకాడమీ అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ ఎఫ్ఆర్వో స్వరూపారాణి పేర్కొన్నారు. తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ 35వ బ్యాచ్ ట్రైనీ ఎఫ్‌బీవోల బృందంతో ఆదివారం పెంచికల్‌పేట్ రేంజ్‌లో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పాలరాపు గుట్ట రాబందుల ఆవాసాలు, గడ్డి మైదానాలు, నీటి కుంటలు, వన్యప్రాణులు, అడవి సంపద అభివృద్ధి సంరక్షణ, పులుల కదలికలు వంటి అంశాలపై అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ స్వరూపారాణి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెంచికల్‌పేట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు జమీల్ అహ్మద్, ఆస్మా, జగన్మోహన్ గౌడ్, ఎఫ్‌బీవోలు అరవింద్ నాయక్, మహేశ్, శ్రావణ్‌కుమార్, దినేశ్, లచ్చన్న, విజయలక్ష్మి, యానిమల్ ట్రాకర్స్, ట్రైనీ ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు.

బెజ్జూర్ అటవీ ప్రాంతంలో..

బెజ్జూర్, అక్టోబర్ 20 : బెజ్జూర్ అటవీ ప్రాంతంలో ట్రైరనీ ఎఫ్‌బీవోలు పరిశీలించారు. బెజ్జూర్ రేంజ్‌లోని డీఆర్వో శ్రావణం ఆధ్వర్యంలో దూలపల్లి ఫారెస్ట్ అకాడమీ అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ ఎఫ్ఆర్వో స్వరూపారాణి అటవీ ప్రాంతంలోని కొత్త విషయాలపై అవగాహన కల్పించారు. దీంతో బ్యాచ్‌లోని 35 మంది ట్రైనీ ఎఫ్‌బీవోలు ప్రతీ విషయం నోట్ చేసుకున్నారు. అటవీ ప్రాంతంలో ఇందిర్‌గాం బీట్ బేస్‌క్యాంప్, వన్యప్రాణుల కదలికలను ఎలా తెలుసుకోవాలో నోట్ చేసుకున్నారు. ఎఫ్‌బీవో వెంకటేశం, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్స్ మొబైల్ ఆఫీస్ పార్రంభం

బహుమతులు అందజేస్తున్న నాయకులు

తాండూర్, అక్టోబర్ 20 : తాండూర్ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ మీటింగ్, కార్యక్రమాల కోసం ఏర్పాటు చేసుకున్న మొబైల్ ఆఫీస్‌ను ఆదివారం నాయకులు ఎండీ ఈసా, సిరంగి శంకర్, సాలిగామ బానయ్య, యూనియన్ నాయకులు ప్రారంభించారు. దసరా సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటో కాంపిటీషన్‌లో విజేతలకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. నాయకులు పెద్దబోయిన శంకర్, న్యాయవాది జుబేర్, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మేడిపల్లి చంద్రశేఖర్, పుప్పాల శోభన్, కార్యదర్శి రమేశ్, ఉపాధ్యక్షుడు మోయిన్, మాజీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, సభ్యులు రవికిరణ్, రవీందర్, రంజిత్, సాయి, అనిల్, శ్రీనివాస్, సురేశ్, ప్రసాద్, శివ, వెంకటేశ్, సుమన్, దుర్గాప్రసాద్, కిరణ్ పాల్గొన్నారు.

వర్షాల కోసం పూజలు

బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

పెంచికల్‌పేట్, అక్టోబర్ 19 : వర్షాలు రాక పంటలు ఎండిపోతుండడంతో మండల కేంద్రంలో రైతులు భీమన్న దేవుడికి బోనాలు సమర్పించారు. ముందుగా బోనాలతో డప్పుచప్పుళ్ల నడుమ ఊరి చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భీమన్న దేవుడికి నైవేద్యం సమర్పించారు. మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నాయకులు



మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్యతో జిల్లా నాయకులు

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 20 : హైదరాబాద్‌లోని బర్కత్‌పురాలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి జిల్లా నాయకులు హాజరయ్యారు. జిల్లాలో సంఘం బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో మున్నూరుకాపు సంఘం బలోపేతానికి సంబంధించిన పలు అంశాలను తెలియజేస్తూ రాష్ట్ర కార్యవర్గానికి జిల్లా నాయకులు వినతిపత్రం అందజేశారు. మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు మిట్ట వెంకన్న, గడ్డల సురేశ్, మణిగొండ వెంకటేశ్, పోలంపల్లి గణపతి, మేకర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెబ్బెనలో కర్వా చౌత్ పూజలు చేస్తున్న మహిళలు

కర్వాచౌత్ పూజలు

రెబ్బెన, అక్టోబర్ 20 : రెబ్బెన మండల కేంద్రంలో ఆదివారం రాత్రి మహిళలు భక్తి శ్రద్ధలతో కార్తీకమాసం కర్వాచౌత్ పూజలు నిర్వహించారు. మహిళలు రోజంతా ఉపవాసం ఉండి తులసి చెట్టు వద్ద పూజలు చేశారు. చంద్రుడిని చూసిన తరువాతో భర్తతో కలిసి ఉపవాసం విరమించారు. భర్త క్షేమం కోసం ఈ పూజలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పలువురు మహిళలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదలు చేయాలి

కాగజ్‌నగర్, అక్టోబర్ 20 : తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్ ఆర్పీల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్పీలతో కలిసి ఆదివారం పట్టణంలో సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆర్పీలకు ఏప్రిల్ నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులుపడుతున్నారన్నారు. వేతనాలు చెల్లించడంతో పాటు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పద్మ, కవిత, సునీత, రమ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుడి మార్గంతోనే సుఖమయ జీవనం

వాంకిడి, అక్టోబర్ 20 : బుద్ధుడి మార్గంతో ప్రతి ఒక్కరూ సుఖమయ జీవనం గడుపవచ్చని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ అన్నారు. మండలంలోని ఖమాన గ్రామంలో ఆదివారం నిర్వహించిన పదో వర్షవాస్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహాసభ జిల్లా నాయకుడు దుర్గం శ్యాంరావ్, ఉపాధ్యక్షులు తుకారాం, ఉప్రే వినేశ్, కోశాధికారి దుర్గం తిరుపతి, వాంకిడి అంబేద్కర్ సంఘం నాయకులు ఉప్రే విజయ్, కోబ్రగాడే విలాస్, సందీప్, జాడే సంతోష్, బౌద్ధ ఉపాసక్ కిషన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

కౌటాల, అక్టోబర్ 20 : మండలంలోని తుమ్డిహట్టి గ్రామానికి చెందిన సత్తుపాటి చంద్రశేఖర్ డీఎస్సీలో ఎస్జీటీ ఉద్యోగం సాధించగా, ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం నాయకులు, తదితరులున్నారు.

దండేపల్లి(జన్నారం), అక్టోబర్ 20 : జన్నారం మండలం పొనకల్ పట్టణానికి చెందిన ఎంఏ యాసీన్ సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఎంపికైన సందర్భంగా మండల మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు ఉన్నారు.

ఆవుదాడిలో వృద్ధురాలికి గాయాలు

కాగజ్‌నగర్, అక్టోబర్ 20 : కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీ కట్టమైసమ్మ దేవాలయం సమీపంలో ఆవుదాడిలో క్యాతం రాధమ్మకు తీవ్రగాయాలయ్యాయి. ఉదయం 10 గంటల ప్రాంతంలో రాధమ్మ బయటకు వెళ్లగా, ఎదురుగా వచ్చిన ఆవు ఒక్కసారిగా దాడి చేసింది. తల భాగంలో ఎఉమక విరిగిందని, చాతితో పాటు పలు చోట్ల గాయాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రైవేటు దవాఖానకు, అక్కడి నుంచి కరీంనగర్ దవాఖానకు తరలించారు. అక్కడి వైద్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు రెఫర్ చేసినట్లు తెలిపారు. అదే ఆవు రాత్రి, ఉదయం వాకింగ్ చేసే వారిపై దాడి చేసినట్లు కాలనీ వాసులు చెబుతున్నారు. దాడి చేసిన ఆవు బందీ చేయగా, మృతి చెందింది. ఆవు ప్రవర్తనను పరిశీలించి, ఆవుకు రేబిస్ సోకిందని పశువైద్యాధికారి విజయ్ స్పష్టం చేశారు.

కేటగిరీ పదోన్నతులు కల్పించాలి

శ్రీరాంపూర్, అక్టోబర్ 20 : సింగరేణిలో ఉద్యోగోన్నతులు వెంటనే ప్రకటించాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సంస్థలోని గనులు, డిపార్ట్‌మెంట్లు, ఓసీపీల్లో వివిధ కేటగిరీల్లో పనిచేసి, అర్హత ఉన్న కార్మికులకు వెంటనే ఉద్యోగోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్‌లోనే ప్రకటించాల్సిన ఉద్యోగోన్నతులు ఇప్పటి వరకు ప్రకటించకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో కార్మికులు వేతనాలు కోల్పోతున్నారని, ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు.

రాజధాని

బిల్లుల భారం తగ్గేదెలా?

క్రెడిట్ కార్డ్ బకాయిల చెల్లింపులకు దారులివీ..



క్రెడిట్ కార్డుల్ని సవ్యంగా వినియోగిస్తే వాటితో ఎన్నో లాభాలుంటాయి. ఆర్థిక పరిస్థితుల నిర్వహణలో వీటి పాత్ర ఎంతో ప్రభావవంతం. కానీ దురదృష్టవశాత్తూ చాలామంది ఈ క్రెడిట్ కార్డుల వాడకంతో మితిమీరిన ఖర్చుల వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ క్రమంలోనే బిల్లులను చెల్లించలేని దుస్థితికి చేరుకుంటున్నారు. అయితే భారమైన క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులకు కొన్ని మార్గాలున్నాయి. వాటిలో..

ఈఎంఐల్లోకి మార్చడం

చాలా క్రెడిట్ కార్డు సంస్థలు బకాయిలను ఈఎంఐల్లోకి మార్చుకునే సౌకర్యం వినియోగదారులకు ఇస్తున్నాయి. నిజానికి మెజారిటీ బ్యాంకులు ఈ సదుపాయాన్ని ఉచితంగానే కార్డుదారులకు అందిస్తున్నాయి. దీనివల్ల ఒకేసారి పెద్ద మొత్తంలో నగదును సమకూర్చుకునే భారం తప్పుతుంది. అయితే క్రెడిట్ కార్డు బిల్లులను ఈఎంఐల్లోకి మార్చుకునే ముందు కనిపించని చార్జీలు ఏమైనా ఉన్నాయా?, ప్రాసెసింగ్ ఫీజులుంటాయా? అన్నది జాగ్రత్తగా చూసుకోవడం మంచిది.

బిల్లింగ్ విధానంపై అవగాహన

క్రెడిట్ కార్డు వినియోగదారులు తప్పక తమ క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ సైకిల్‌ను తెలుసుకోవాలి. బ్యాంకులు క్రెడిట్-ఫ్రీ పీరియడ్‌ను కల్పిస్తాయి. ఇందులో బకాయిల చెల్లింపునకు 30 రోజుల స్టేట్‌మెంట్ సైకిల్, దానిపై 15 రోజుల గ్రేస్ పీరియడ్ ఉంటాయి. ప్రతి నెలా బిల్లింగ్ సైకిల్ ఏ తేదీన మొదలవుతుందో చూసుకోవాలి. ఆ తేదీ తర్వాత కొంటే మనకు పేమెంట్‌కు ఎక్కువ సమయం ఉంటుంది. ఉదాహరణకు మీ క్రెడిట్ కార్డు బిల్లు డ్యూ డేట్ ఆగస్టు 4న ఉన్నది. ఆ బిల్లు స్టేట్‌మెంట్ జూలై 18న వచ్చింది. అయితే జూలై 19న మీరు మీ క్రెడిట్ కార్డు ద్వారా ఓ వస్తువును కొన్నారు. అప్పుడు అది తర్వాతి బిల్లు స్టేట్‌మెంట్‌లో ఉంటుంది. దాన్నిబట్టి సెప్టెంబర్ 4వరకు మీరు దాని చెల్లింపునకు వ్యవధి ఉంటుందన్నమాట. ఒకవేళ జూలై 17న కొంటే ఆగస్టు 4కల్లా చెల్లించాల్సిందే. రెండ్రోజులు ఆగి కొనడం వల్ల ఇంత లాభం ఉంటుంది. సమయం ఎక్కువగా ఉండటం వల్ల నగదు సర్దుబాటుకు వీలుంటుంది.

పర్సనల్ లోన్

క్రెడిట్ కార్డు బకాయిలపై పడే వడ్డీ రేటు కన్నా.. వ్యక్తిగత రుణాలపై పడే వడ్డీ రేటు తక్కువ. కాబట్టి ఎక్కువగా ఉన్న క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లించేందుకు పర్సనల్ లోన్ల సహాయం తీసుకోండి. మీ క్రెడిట్ స్కోర్ బాగుంటే వడ్డీరేటు ఇంకా తగ్గుతుంది. అలాగే మినిమం కంటే ఎక్కువగా క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లిస్తే మంచిది. అధిక వడ్డీ బకాయిలను ముందుగా చెల్లించాలి. తక్కువ మొత్తాలను తీర్చడానికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. అంతకన్నా ముందు అనవసరపు కొనుగోళ్లను తగ్గిస్తే బిల్లుల భారం తగ్గుతుంది.



రిటైర్మెంట్ ప్లానింగ్ ఇలా..

ద్రవ్యోల్బణం ప్రభావాన్ని మరువద్దు

రిటైర్మెంట్ కోసం పెట్టుబడులు పెడుతున్నప్పుడు ద్రవ్యోల్బణం ప్రభావాన్ని పరిశీలించడం చాలాచాలా ముఖ్యం. భవిష్యత్తులో ఆయా వస్తూత్పత్తులు, సేవల ధరల్లో చోటుచేసుకునే పెరుగుదలనే ఈ ద్రవ్యోల్బణం సూచిస్తుంది. ఒకవేళ దీన్ని పరిగణనలోకి తీసుకోకుండా రిటైర్మెంట్ పెట్టుబడులు పెట్టినట్లైతే ఆ వచ్చే సొమ్ము పెరిగిన ధరలకే పోతుంది తప్ప.. మీ అవసరాలకు మాత్రం చాలదు. దీనివల్ల మీ పదవీ విరమణ అనంతరం జీవితం కూడా ఆశించిన స్థాయిలో ఆనందంగా ఉండదు. అందుకే ఇప్పటి ద్రవ్యోల్బణం స్థాయి, అప్పటి ద్రవ్యోల్బణం లెక్కల్ని అంచనా వేసి, దానికి తగ్గట్టుగానే పెట్టుబడులకు వెళ్తే లాభదాయకం.

పాడుపుపై ధరల దెబ్బ

రిటైర్మెంట్ సేవింగ్స్‌పై ద్రవ్యోల్బణం ప్రభావం నిజంగా చెప్పాలంటే చాలా ఎక్కువే. ఎంతోమంది వృద్ధులు వారి పెన్షన్, రిటైర్మెంట్ ఫండ్స్‌పైనే ఆధారపడి జీవిస్తూంటారు. అయితే పెరిగే ధరలు వారి రిటైర్మెంట్ సేవింగ్స్ వాస్తవ విలువ క్షీణతకు దారితీస్తాయి. దేశంలో ద్రవ్యోల్బణం హెచ్చుతగ్గులు.. సాధారణ వ్యక్తులు, వేతన జీవులనే అధికంగా ప్రభావితం చేస్తుంటాయి. పదవీ విరమణ అనంతరం పెన్షన్ ఆదాయంపై జీవించేవారికీ ద్రవ్యోల్బణం కష్టాలు తప్పవు. అందువల్ల కాబట్టి ముందుగానే ద్రవ్యోల్బణం అంచనాలతో పెట్టుబడులకు దిగితే ఆ ఇబ్బందులను వృద్ధాప్యంలో అధిగమించవచ్చు. లేకపోతే చాలీచాలని ఆదాయంతో సమస్యల్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది.

ఇదీ సంగతి..

రిటైర్మెంట్ సేవింగ్స్‌ను ద్రవ్యోల్బణం ఏవిధంగా ప్రభావితం చేస్తుందో చూద్దాం. ఉదాహరణకు.. నేడు మీ ఖర్చులు రూ.5,000 లుగా ఉన్నాయి. అయితే 6 శాతం ద్రవ్యోల్బణం ప్రభావంతో భవిష్యత్తులో ఈ ఖర్చు రూ.5,300లకు పెరిగిందనుకుంటే, వచ్చే 30 ఏండ్లలో.. అది దాదాపు రూ.28,700లను తాకగలదు. దీన్నిబట్టి ఒక్కసారి ఆలోచించండి.. మీరు ఈరోజు బాగానే పొదుపు చేస్తున్నామనుకుంటున్న మొత్తాలు, అప్పటికి ఎంతమేరకు మీ ఖర్చుల్ని భరించగలవోనని.

అధిక నిధి ఎలా?

ద్రవ్యోల్బణం ప్రభావం నుంచి మీ రిటైర్మెంట్ ఫండ్స్ రక్షణకు ఈ విధంగా ప్రయత్నించవచ్చని కొందరు నిపుణులు సలహా ఇస్తున్నారు. వాటి ప్రకారం..

ఈక్విటీల్లో పెట్టుబడులు

ద్రవ్యోల్బణాన్ని మించి ఆకర్షణీయ రాబడులను అందుకోవాలంటే.. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులను పరిశీలించడం ఉత్తమం. దీర్ఘకాలంలో పెద్ద ఎత్తున ఆదాయం లేదా లాభాలను పొందాలంటే ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ సరిఅని చెప్పవచ్చు. నిజానికి స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. అయితే షార్ట్-టర్మ్ ఇన్వెస్టర్లకే ఈ రిస్క్ ఉంటుందని కూడా గుర్తుంచుకోవాలి. రోజూ చూస్తున్న ఒడిదొడుకులు వీరినే ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. లాంగ్-టర్మ్ ఇన్వెస్టర్లకు ఇది తక్కువే. అందుకే స్వల్పకాల లక్ష్యాలతో ఈక్విటీల్లో పెట్టుబడులకు దిగవద్దు. అందుకు భిన్నంగా ముందుకెళ్తే.. ద్రవ్యోల్బణాన్ని మేనేజ్ చేసే ఆకర్షణీయ రిటర్న్స్‌ను సొంతం చేసుకోవచ్చు. ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకున్నట్లైతే మరింతగా సత్ఫలితాలుంటాయి.

పెట్టుబడుల వర్గీకరణ

పెట్టుబడుల వర్గీకరణ వాటికున్న రిస్కుల్ని తగ్గించగలదు. అందుకే మీ పోర్ట్‌ఫోలియోలో రకరకాల పెట్టుబడి సాధనాలను చేర్చుకోండి. నిపుణుల సూచనల ప్రకారం.. స్టాక్స్‌లో 30 శాతం, బాండ్లలో 30 శాతం, రియల్ ఎస్టేట్‌లో 30 శాతం, నగదు-బంగారంపై మిగతా 10 శాతం పెట్టుబడులు పెడితే లాభదాయకంగా ఉంటుంది. ఇలా చేస్తే ఆయా రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించవచ్చు. ఒక ట్రెండు రంగాల్లో నష్టాలు వాటిల్లినా.. మిగతా రంగాల్లోని లాభాలతో వాటిని భర్తీ చేసుకోవచ్చు. ముఖ్యంగా అధిక ద్రవ్యోల్బణం ఉన్నప్పుడు ఈ పెట్టుబడులు కలిసొస్తాయి. అందుకే ఒకే రంగంపై దృష్టి పెడుతూ అందులోనే మొత్తం సొమ్మును పెట్టుబడిగా పెడితే పెద్దగా వృద్ధికి ఆస్కారం ఉండదు. పైగా సదరు రంగం కుదేలైతే మనమూ మునిగిపోతాం.

ఫ్లోటింగ్-రేట్ బాండ్లు, ఫండ్లు

ద్రవ్యోల్బణం అధికంగా ఉన్నప్పుడు స్వల్పకాలంలో మంచి రాబడులను అందుకోవడానికి ఈ ఫండ్లు చక్కగా దోహదం చేయగలవు. సాధారణంగా ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంటే, వడ్డీరేట్లూ ఎక్కువగానే ఉంటాయి. ధరల్ని అదుపు చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపోరేటును పెంచేస్తుంది. దీనివల్ల బ్యాంకుల రుణాలపై వడ్డీరేట్లూ పెరుగుతాయి. ఈ నేపథ్యంలోనే ఫ్లోటింగ్-రేట్ బాండ్లు, ఫండ్లలో ఇన్వెస్ట్‌మెంట్లు లాభదాయకం. కాబట్టి ద్రవ్యోల్బణం ఎక్కువగా నమోదవుతున్నప్పుడు ఈ ఫండ్లలో ఇన్వెస్ట్‌మెంట్లకు దిగితే అదనపు ఆదాయం అందుకోవచ్చు.

గుర్తుంచుకోండి

ధరలు పెరుగుతున్నప్పుడు రోజువారీ అవసరాల కోసం పెట్టే ఖర్చులూ పెరుగుతూపోతుంటాయి. దీనివల్ల నెలవారీ బడ్జెట్ తలకిందులవుతూ ఉంటుంది. కనుక ప్రతీ నెలా ఖర్చులు ఏవి? అన్నదానిపై స్పష్టత ఉంచుకుంటే ఎక్కడ అదనపు ఖర్చులుంటున్నాయో గుర్తించవచ్చు. అలాగే మ్యూచువల్ ఫండ్స్, సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల ద్వారా కూడా పెట్టుబడులకు దిగి స్టాక్ మార్కెట్‌లో ప్రవేశించవచ్చు. సురక్షితమైన పెట్టుబడుల కోసం ఎఫ్‌డీ, ప్రభుత్వ పథకాలు బెటర్. పోస్టాఫీస్ స్కీములూ లాభదాయకమే. ఐటీ మినహాయింపులూ ఉంటాయి.

పీవోఎంఐఎస్ భళా

నెలనెలా ఆదాయాన్ని ఆశించేవారు, సురక్షిత పెట్టుబడులపట్ల ఆసక్తిగలవారు పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీం (పీవోఎంఐఎస్)ను పరిశీలించవచ్చు. ఈ కేంద్ర ప్రభుత్వ పథకం ఆకర్షణీయ వడ్డీరేటును అందిస్తున్నది. అక్టోబర్-డిసెంబర్‌కు 7.40 శాతం వడ్డీరేటు వస్తున్నది. ఇతర చిన్నమొత్తాల పొదుపు పథకాల వడ్డీరేట్ల మాదిరిగానే ఈ పీవోఎంఐ స్కీం వడ్డీరేటును కూడా మూడు నెలలకోసారి సవరిస్తారు. ఇక ఈ పథకం కచ్చితమైన రాబడులను మదుపరులకు అందిస్తుంది. డెట్ ఇన్వెస్ట్‌మెంట్ల కంటే అవి ఉత్తమంగానే ఉంటాయి. స్కీం మెచ్యూరిటీ కాలవ్యవధి ఐదేండ్లు. గరిష్ఠంగా రూ.9 లక్షలు పెట్టుబడిగా పెట్టవచ్చు. ఇద్దరు లేదా ముగ్గురితో కలిసి కూడా స్కీంలో చేరవచ్చు. అప్పుడు పెట్టుబడి పరిమితి రూ.15 లక్షలు. ఇక 10 ఏండ్లు దాటిన పిల్లల పేరుతో కూడా స్కీంను తీసుకోవచ్చు.

అప్రమత్తత అవసరం

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. ప్రతికూల పరిణామాల మధ్య మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 156.61 పాయింట్లు లేదా 0.19 శాతం క్షీణించి 81,224.75 వద్ద నిలిచింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 110.20 పాయింట్లు 0.44 శాతం పతనమై 24,854.05 దగ్గర ఆగింది. ఈ క్రమంలో ఈ వారం కూడా అమ్మకాల ఒత్తిడికే ఎక్కువగా వీలున్నట్టు అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-